# వేయిలింగాలకోన దర్శనం (శ్రీకాళహస్తి)

భూలోకంలో ఒక అద్భుత ప్రదేశం వేయి లింగాల కోన

శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం నుండి 8 కి.మీ దూరంలో కీకారణ్యంలో ఈ వేయిలింగాల కోన ఉన్నది.

ఇది ఒక ప్రకృతి రమణీయమైన స్థల రాజము. ఈ కోనలో యక్షేశ్వరలింగం కలదు. ఇందు యక్ష రూపమున పరమేశ్వరుడు దేవతలకు దర్శనమిచ్చును.

ఉమాదేవి అను జ్ఞాన ప్రసూనాంబాదేవి దేవేంద్రులకు జ్ఞానోపదేశం చేసినది ఇచ్చటనే అలాగే అనేకమంది మహర్షులు ,శిష్యులకు తత్వోపదేశం చేసిన పవిత్ర పుణ్య ప్రదేశము.

వేయి లింగాల కోనలో నాగకన్యలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న కొలనులో పవిత్ర స్నానమాచరించి పక్కనే ఉన్న శివాలయంలో శివునికి పూజలు చేస్తారని చెపుతారు,

ఆ ఆనవాళ్ళు కూడా కనపడతాయని అంటారు. నాగుపాముల రూపంలో వచ్చి పూజలు చేస్తారని చారిత్రక ఆధారాలు ఉన్నాయి.

శ్రీ కాళహస్తి నుండి వేడాం దాటిన తర్వాత అటవీ ప్రాంతంలో ఇలాంటి సుందరమైన,ఆధ్యాత్మిక ప్రదేశం ఉందని చాలా మంది భక్తులకు తెలియదు.

కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఇక్కడ అటవీ ప్రాంతం లో శివుని ఆలయం ఒక గుహ లాంటి ప్రాంతం లో కలదని చారిత్రక ఆధారాలు ఉన్నాయి

ఈ ప్రాంతానికి నడక ద్వారానే చేరుకోవాలి,చుట్టూ అటవీ ప్రాంతం,కొండల మీద నుండే దుమికే ప్రవాహాలు,పచ్చని చెట్లు సందర్శకులను మైమరిపిస్తాయి.

మార్గ మధ్యం లో పురాతన దేవతా మూర్తుల విగ్రహాలు కనిపిస్తాయి,ఇంతటి అరణ్య మార్గంలో కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఈ విగ్రహాలు ఎవరు ప్రతిష్టించి ఉంటారు అనే భక్తి భావం కలుగుతుంది.

ఇక్కడ స్వామి వారిని దర్శిస్తే సకల పాపాల హరణం అని చెపుతారు

సాయంత్రం 5 దాటితే ఎవరు ఇక్కడ సంచరించరు, ఒక్కరే కాక,గుంపులుగా ఈ ప్రదేశానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటారు.












శ్రీ సహాశ్రలింగేశ్వర స్వామివారి ఆలయము






నాగ కన్యలు
స్నానం



